**14)SWACH SARVEKSHAN CAMPAIGN PROGRAM AT R.K.BEACH ORGANIZED BY GVMC AND Mrs. A.V.N. COLLEGE (17TH February, 2023)**






**15)MARTYR'S DAY AND WORLD LEPROSY DAY (22nd February, 2023)**





NSS unit organised Martyr's day and the Department of Zoology organised World Leprosy day

**16) SWATCH SARVEKSHAN PROGRAMME (24th February, 2023)**






17) SAGAR TEERA SWATCHATHA AT SAGAR NAGAR (26th February, 2022)






### 18) NO TO SINGLE PLASTIC USAGE AT RK BEACH, VISAKHAPATNAM (18th March, 2023)






**19) NATIONAL INTEGRATION CAMP (19th to 23rd March, 2023)**




**One of our NSS unit students of Mrs. A. V. N. College, Mr. Jitin Sharma got selected to participate in National integration camp at Puri, Orissa from 19th - 23rd March, 2023**

**20) G-20 UNIVERSITY CONNECT ENGAGING YOUNG MINDS PRE-EVENT CELEBRATIONS (25th March, 2023)**

# ప్రతిభావంతులైన విద్యార్థులకు అభినందన




(అక్షరశిల్పమ్ ప్రతినిధి - విశాఖపట్నం)

ఆంధ్రా యూనివర్శిటీ ఆధ్వర్యంలో జరుగనున్న జీ-20 యూనివర్శిటీ కనెక్ట్ యంగేజింగ్ యంగ్ మైండ్స్ కార్యక్రమానికి సంబంధించి ప్రీ ఈవెంట్స్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. అందులో భాగంగా నగరంలోని ఏవీఎన్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన పోస్టర్లను రూపొందించారు. పచ్చదనం పెంపొందించి కాలుష్యాన్ని నివారించేందుకు పలువురు విద్యార్థులు పలు పోస్టర్లను తయారు చేసి తమ ప్రతిభాపాటవాలు చాటుకున్నారు. ఇందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆంధ్రాయూనివర్శిటీ వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియం ఇన్ ఇంజనీరింగ్ కాంప్లెక్స్‌లో విజేతల పేర్లను ప్రకటించారు. ఇందులో ఏవీఎన్ కళాశాలకు చెందిన బిఎస్సి సిబిజెడ్ రెండో సంవత్సరం విద్యార్థులు దుర్గాప్రసాద్, పి.శ్రావణసంధ్య, ఎస్.రమణమూర్తి, ఎంపిసి రెండో సంవత్సరం చదువుతున్న భగవాన్ పాత్రో పోస్టర్ డిజైనింగ్, ఎంపిసి రెండో సంవత్సరం చదువుతున్న ఆర్.ప్రశాంతి వ్యాసరచనలో మొదటి స్థానాన్ని సంపాదించారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ ఏవి అదీప్ భానోజీరావు, ప్రిన్సిపాల్ ఎం.సింహాద్రినాయుడు, ఇంగ్లీష్ విభాగం హెచ్ఓడి పైడి రజని, అర్చన, అధ్యాపక బృందం, సిబ్బంది అభినందించారు.

Mrs A.V.N. college students won third prize in poster making, and First prize in Essay competition in G-20 University connect program held at Sri Y. V. S. Murthy Auditorium in Engineering college campus, Andhra University, Visakhapatnam


Green development climate finance.
G20


RIS
Ministry of External Affairs
Andhra University
Welcome
10.00 am


ANDHRA UNIVERSITY
University Connect






V Talk TV
విజ్ఞానం - వినోదం - విశ్లేషణ

యూనివర్సిటీ కనెక్ట్ యంగేజింగ్, యంగ్ మైండ్స్‌లో ఏపీఎన్ విద్యార్థుల ప్రతిభ

21) **DISTRIBUTION OF CLOTHES TO POOR BY NSS STUDENTS ALONG WITH NGO (26th March, 2023)**



22) **DR. B. R. AMBEDKAR JAYANTHI CELEBRATIONS- RIGHT TO EDUCATION (14th April, 2023)**








V Talk TV

విజ్ఞానం - వినోదం - విశ్లేషణ

# ఏవీఎన్ కళాశాలలో ఘనంగా అంబేడ్కర్ జయంత్యుత్సవం

**23) WORLD EARTH DAY (22nd April, 2023)**




Mrs AVN College NSS Volunteers have attended the seminar of Mana Boomi Mana Badhyatha at AU convention hall






World earth day is celebrated to create awareness about the need to save our planet earth and thank nature for all it's bounties. In connection with earth day the Andhra University has conducted elocution on the topic “avoid usage of polythene in temples”

24) **WORLD ENVIRONMENT DAY (5th June, 2023)**






## పర్యావరణ పరిరక్షణతో మానవాళికి మనుగడ

### మిసెస్ ఏవీఎన్ కళాశాలలో వ్యాసరచన పోటీలు






On the eve World Environmental Day, the NSS unit of Mrs. A. V. N. College in association with Andhra medical College community medicine department has organised a talk on pollution. On this occasion essay writing competition was conducted and students were given prizes and participation certificates

25) **YOGA DAY (21st June, 2023)**






# ఏవిఎన్ కాలేజీలో ఘనంగా యోగా డే..





(అక్షరశిల్పమ్ ప్రతినిధి - విశాఖపట్నం)

విశాఖ వన్ టౌన్‌లోని మిసెస్ ఏవిఎన్ కాలేజీలో యోగా డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ ఎం సింహాద్రినాయుడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ యోగాను ప్రపంచం మొత్తం పట్టాభిషేకం చేస్తోందని అన్నారు. వైద్య శాస్త్రంలో యోగా నయం చేయలేని జబ్బు లేదని కొనియాడారు. యోగా శిక్షకురాలు ,ఇంగ్లీష్ విభాగాధిపతి పైడి రజని యోగాసనాలు శిక్షణ నిచ్చారు. అనంతరం సూర్యనమస్కారాలు చేసి, యోగాసనాలు వేశారు.. విద్యార్థులకు ఆరోగ్యానికి వారి మనోల్లాసానికి యోగా ఒక గొప్ప వరమని చెప్పుకొచ్చారు. ఆసక్తి గల విద్యార్థులకు యోగాసనాలు శిక్షణ ఇస్తున్నట్లు పైడి రజని చెప్పారు. ఈ కార్యక్రమంలో విమెన్ సెల్ సభ్యులు స్వరాజ్య లక్ష్మి, ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్ కృష్ణ కుమారిలు పాల్గొని యోగా దినోత్సవ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ విభాగాలుతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థిని, విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

26) **NATIONAL ACTION PLAN FOR DRUG DEMAND REDUCTION**
**(22nd June, 2023)**







V Talk TV

విజ్ఞానం - వినోదం - విశ్లేషణ



# ఏవీఎన్ కళాశాలలో మాదకద్రవ్యాల దుష్ప్రభావంపై సదస్సు

వీటాక్ టీవీ (విశాఖపట్నం): నగరంలోని ఏవీఎన్ కళాశాల లో గురువారం ఎన్ఎంబీఏ నిషా ముక్త్ భారత్ అభియాన్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, విశాఖపట్నం ఆధ్వర్యంలో ' నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ రిడక్షన్' యాక్షన్ ప్లాన్‌పై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వక్తలు ఆల్కహాల్ దుష్పరిణామాలను వివరించారు. సీనియర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ ఎం.వి.శేషమ్మ, అసిస్టెంట్ డైరెక్టర్ ఫర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్డ్, ట్రాన్స్‌జెండర్, సీనియర్ సిటిజన్స్ జె.మాధవి, స్పెషల్ ఎన్‌జీఓ సీఐ నగేష్, మానసిక వైద్యనిపుణురాలు మాధవీలత, ఎస్వీపీ ఎన్‌టీఆర్ సెక్రెటరీ టి.ఎస్.రాజా, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్.శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సింహాచలం నాయుడు, కరెస్పాండెంట్ ఏవీ అభినవ్ భారతీరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో విద్యార్థులు, కళాశాల ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ కృష్ణకుమారి, ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ విభాగాధిపతి సంతోష్‌కుమార్, లైబ్రేరియన్ స్వరాజ్యలక్ష్మి, అధ్యాపకులు ఇందిర, మల్లిక, సునీత, అనిత, లావణ్య, నరసింహమూర్తి పాల్గొన్నారు.



27) **AWARENESS PROGRAM ON NEW EDUCATION POLICY**
**(26th June, 2023)**






# నాలుగేళ్ల డిగ్రీతో ఎంతో ప్రయోజనం

డాబాగార్డెన్స్: విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు, విదేశాల్లో ఉన్న అవకాశాల నేపథ్యంలో నాలుగేళ్ల పాటు చదువుకునే డిగ్రీకి ఎన్నో ప్రయోజనాలున్నాయని ఏవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సింహాద్రినాయుడు తెలిపారు. నాలుగేళ్ల డిగ్రీ కోర్సులపై సోమవారం కళాశాల ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల డిగ్రీ కోర్సు సింగిల్ సబ్జెక్ట్ జాయిన్ అయిన విద్యార్థులున్నారని, వారందరికీ విదేశాల్లో ఉద్యోగావకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. డీన్ శంకరనారాయణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కృష్ణకుమారి, ఎగ్జామినేషన్ కన్వీనర్ సీహెచ్ మల్లిక, హిందీ ఫ్యాకల్టీ జేవీఎస్వీఎల్ శ్రీనివాసమూర్తితో పాటు కళాశాలలోని 17 విభాగాలకు చెందిన డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 28) AWARENESS PROGRAM ON DRUG ABUSE AND HUMAN TRAFFICKING (28th June, 2023)

# మత్తు పదార్థాలు ఉపయోగిస్తే చిత్తే



(అక్షరశిల్పమ్ ప్రతినిధి – విశాఖపట్నం)

మత్తు పదార్థాలను, మాదక ద్రవ్యాలను వినియోగించడం ద్వారా మనిషి జీవితం చిత్తు కావడంతో పాటు చట్టపరంగా కఠినమైన శిక్షలను అనుభవించాల్సి వస్తుందని ఆంధ్రా మెడికల్ కాలేజ్(ఏఎంసీ) ప్రొఫెసర్లు అన్నారు. డ్రగ్ ఎబ్యూజ్ అండ్ హ్యూమన్ ట్రాఫికింగ్ అనే అంశంపై వక్తృత్వ పోటీలను నగరంలోని మిసెస్ ఏవీఎన్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సింహాద్రినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కె.ఎల్.ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ కె.కిరణ్, డాక్టర్ ఎర్రయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడారు. నేటితరం యువత మత్తు పదార్థాలు బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, దీనిమూలంగా ఆరోగ్యపరంగా నష్టపోవడంతో పాటు చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారన్నారు. మానవ అక్రమ రవాణా కూడా నేటిరోజుల్లో పెరిగిపోతూ సమాజానికి తీవ్రమైన నష్టం కలుగుతుందని, వీటి బారిన పడకుండా యువతరం అప్రమత్తంగా ఉండాలని, మహిళల రక్షణకు జాగ్రత్త వహించాలన్నారు.

ఏ ప్రాంతంలో ఏ చిన్న సంఘటన జరిగినా పోలీస్ అధికారులకు సమాచారం అందించి వారిని కాపాడాల్సిన బాధ్యత యువతరంపై ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు యువకులు వక్తృత్వ పోటీల్లో తమ వాణి వినిపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.